# కొత్తగూడెంలో మైన్‌మ్యాక్స్‌ను ఆవిష్కరించిన సియెట్ స్పెషాలిటీ టైర్స్

**కొత్తగూడెం :** సియెట్ స్పెషాలిటీ టైర్స్ లిమిటెడ్ (సిఎస్‌టిఎల్) టిప్పర్ ట్రక్కులకు అవసరమయ్యే 'మైన్‌మ్యాక్స్' ప్రత్యేక టైర్లను కొత్తగూడెంలో ఆవిష్కరించింది. టైర్ బ్రేకర్ ప్లై టెక్నలాజీతో అందుబాటులోకి తెచ్చిన ఈ టైర్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉంటాయి. క్లిష్టమైన రహదారులపై సులువుగా వెళ్లడంతో పాటు, పంక్చర్ రెసిస్టెన్స్ వీటి విశిష్టత. ఇక్కడ 11.00-20, 12.00-20, 12.00-24 సైజుల్లో ఈ టైర్లు లభిస్తాయి. ఈ మైన్‌మాక్స్ టైర్లు మరింత మెరుగైన గ్రిప్‌ను, ట్రాక్షన్‌ను కలిగి ఉండేలా ప్రత్యేకంగా డిజైన్ చేయబడ్డాయి. అధిక మైలేజీతో పాటు వాహనానికి మరింత మెరుగైన స్థిరత్వాన్ని అందిస్తాయి. "ఈ ప్రాంతంలో భారీ ట్రక్కుల సంచారం ఎక్కువ. కొత్తగూడెంలో మైన్‌మ్యాక్స్ టైర్లను ఆవిష్కరించడం నాకెంతో ఆనందంగా ఉంది. ఈ టైర్లను భారత్‌లో గనులు అధికంగా ఉండే పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒరిస్సా తదితర ప్రాంతాల్లో పరీక్షించి చూశాము. అసాధారణ ఫలితాలు నమోదయ్యాయి. ఈ టైర్లకున్న ఫీచర్లు, ఇవి అందించే లాభాలు వినియోగదారులకు నాణ్యతతో ఉన్న టైర్లనే కొనుగోలు చేశామన్న అభిప్రాయాన్ని కలిగిస్తాయి" అని సియెట్ స్పెషాలిటీ టైర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ గంభీరే వ్యాఖ్యానించారు. మైన్‌మ్యాక్స్ టైర్లు దేశంలోని అన్ని సియెట్ డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ల వద్ద అందుబాటులో ఉంటాయి. సియెట్ స్పెషాలిటీ టైర్స్ లిమిటెడ్ సియోట్‌లో సబ్సిడరీ సంస్థగా ఉంది.

**సియెట్ గురించి..**

హైవే అప్లికేషన్స్, వ్యవసాయం, నిర్మాణం, నౌకాశ్రయాలు తదితర వాటి కోసం సియెట్ ప్రత్యేకంగా సియెట్ స్పెషాలిటీ టైర్స్ లిమిటెడ్‌ను సబ్సిడరీగా ఉంది. సిఎస్‌టిఎల్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 80 దేశాల్లో విస్తరించి ఉంది. గుజరాత్‌లోని హాలోల్‌లో పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్‌అండ్‌డి) సెంటర్‌ను నెలకొల్పింది.